క్లుప్తంగా

మాంసం విక్రేతలపై కేసులు

ప్రత్తిపాడు: ఆరుగురు మాంసం విక్రేతలపై కేసులు నమోదు చేసినట్లు ప్రత్తిపాడు ఎస్‌ఐ కె. నాగేంద్ర తెలిపారు. గణతంత్ర దినోత్సవం రోజు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నియోజకవర్గ కేంద్రంలో మాంస ఉత్పత్తులు విక్రయిస్తున్న ఇద్దరు మాంసం దుకాణాల నిర్వాహకులు, ముగ్గురు చేపల విక్రయదారులతో పాటు గాడిద మాంసం విక్రయిస్తున్న వ్యక్తిపై కేసులు నమోదు చేశారు. వీరిని కోర్టుకు హాజరు పరచనున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

పాఠశాలకు కంప్యూటర్ బహూకరణ



ప్రత్తిపాడు: పాఠశాలకు పూర్వ విద్యార్థి కంప్యూటర్ బహూకరించారు. మండల పరిధిలోని పెదగొట్టిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987–88 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థి పచ్చల అన్నపూర్ణ, వీరయ్య దంపతులు గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం స్థానిక పాఠశాలకు కంప్యూటర్, కలర్ ప్రింటర్‌లను బహూకరించారు. ఆయా పరికరాలను గ్రామ సర్పంచి మరియరాణి, గ్రామస్తుల చేతుల మీదుగా ఇన్‌చార్జి హెచ్‌ఎం జి.వేణుగోపాలరావుకు అందజేశారు.

రైతాంగ, కార్మిక సంఘాల సమస్యలు పరిష్కరించాలి



కాకుమాను: ఎన్నికల సమయంలో ప్రస్తుతం అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు, కార్మిక సంఘాలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని రైతు సంఘ మండల కార్యదర్శి కొత్త వెంకటశివరావు అన్నారు. పెదనందిపాడు, కాకుమాను మండల రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం పెదనందిపాడులో నిరసన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సంఘ జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు, పోపూరి సుధీర్, కాపు వెంకట సుబ్బారావు, నల్లమోతు రాజేంద్ర, గొల్లపూడి సుబ్బారావు, మచ్చా పున్నారావు, గద్దె మల్లేశ్వరరావు, భువనేశ్వరి, షేక్ షమి పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ కమిషనర్

నెహ్రూనగర్: 'డయల్ యువర్ కమిషనర్' సోమవారం నిర్వహించనున్నట్లు కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి ఉదయం 9.30 గంటల నుంచి 10.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 0863–2224202 నంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చని చెప్పారు. ఆనంతరం ప్రజల నుంచి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)ను కౌన్సిల్ హాల్‌లో మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహిస్తామని ప్రజలు స్వయంగా వచ్చి తమ సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చని కోరారు.

ట్రాక్టర్ ఢీకొని బాలుడు మృతి

పట్నంబజారు: ట్రాక్టర్ ఢీకొనడంతో 15 సంవత్సరాల బాలుడు మృతి చెందిన ఘటన గుంటూరు నగరంలో చోటుచేసుకుంది. వెస్ట్ ట్రాఫిక్ పోలీసులు తెలిపిన వివరాలు.. చౌత్రా సెంటర్‌కు చెందిన సాయిదుర్గారోహిత్ కృష్ణ(15) అతని స్నేహితులు తరుణ్ మరో ఇద్దరు కలిసి ఒకే ద్విచక్ర వాహనంపై వెళుతున్నారు. నల్లపాడు రోడ్డులోని సుభాని హోటల్ సమీపంలోకి చేరుకునేసరికి ట్రాక్టర్‌ను వెనక నుంచి ఢీకొట్టారు. దీనితో సాయి దుర్గా రోహిత్ కృష్ణ అక్కడికక్కడే మృతిచెందగా, తరుణ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అయితే మరో ఇద్దరు పరిస్థితి బానే ఉందని పోలీసులు తెలిపారు. ప్రమాదానికి కారణమైన ట్రాక్టర్ డ్రైవర్ అక్కడి నుంచి పరార్ అయ్యాడు. ట్రాక్టర్‌కి సంబంధించిన పూర్తి వివరాలు తెలియరాలేదు. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో జరిగినప్పటికీ పోలీసులు సరిగా స్పందించకపోవడంతో ట్రాక్టర్ ఆచూకీ తెలియరాలేదని తెలుస్తోంది. అయితే పోలీసులు కథనం ప్రకారం బాలుడు వెళ్లి ట్రాక్టర్ నీ గుద్దుకున్నాడని చెబుతున్నారు. అక్కడ స్థానికులు మాత్రం ట్రాక్టర్ గుద్ది వెళ్లిపోయిందనే వాదనలు వినవస్తున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నారు.



వింజనంపాడు కిట్స్ కళాశాలలో ఎన్‌సీసీ విద్యార్థుల విన్యాసాలు



ప్రత్తిపాడు మండల పరిషత్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ శివపార్వతి



యనమదల కిట్స్ అక్షర్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన



ఎన్‌సీసీ విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న అతిథులు

గణతంత్ర స్ఫూర్తి పతాక రెపరెపలు



కొర్నెపాడు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంపీపీ రాజ్యం



పొన్నూరులో మాజీ సైనిక సంఘ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న కమిషనర్ రమేష్‌బాబు



కాకుమానులో మాట్లాడుతున్న ఎంపీడీఓ యుగకీర్తి



విజ్ఞాన్‌లో విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న వైస్ చాన్సలర్ నాగభూషణం తదితరులు

- గ్రామ గ్రామాన మువ్వన్నెల పతాక రెపరెపలు
- విద్యాలయాల్లో ఘనంగా వేడుకలు

ప్రత్తిపాడు: త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వాడవాడలా మువ్వన్నెల పతాకం ఎగిరింది. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కె.శివపార్వతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. సరోజిని విద్యాలయం విద్యార్థులు చేసిన ప్రదర్శనలు అలరించాయి. తొలుత ఎంపీడీఓ శివపార్వతి గాంధీజీ, అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అన్నమ్మ, ఎంఈఓలు రమాదేవి, లీలారాణి, ఈఓపీఆర్డీ రవికుమార్ పాల్గొన్నారు.

➡ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జి.కరుణకుమార్, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీఓ వి.సుజాతదేవి, పోలీసు స్టేషన్‌లో ఎస్‌ఐ కె.నాగేంద్ర, ప్రత్తిపాడు హైస్కూల్లో హెచ్‌ఎం హెచ్.శ్రీనివాస్, గొట్టిపాడు పీహెచ్‌సీలో డాక్టర్ మేరియునిస్ జెండా ఆవిష్కరించారు.

➡ వట్టిచెరుకూరు మండలం కొర్నెపాడు ప్రాథమిక పాఠశాలలో గణతంత్ర వేడుకలకు ఎంపీపీ చిలకా రాజ్యం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి దాత చిలకా అశోక్ సహకారంతో బహుమతులు పంపిణీ చేశారు.

➡ స్థానిక వేణుగోపాల స్వామి గుడి వద్ద ఉన్న స్వాతంత్య్ర సమరయోధులు గాంధీజీ, పొట్టి శ్రీరాములు విగ్రహాలకు ఆర్యవైశ్య సంఘ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

220 అడుగుల భారీ జెండాతో..

స్థానిక శ్రీనివాస హైస్కూల్ విద్యార్థులు 220 అడుగుల భారీ జెండాతో చేసిన కవాతు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్కూల్ కరెస్పాండెంట్ బాపతు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పాఠశాల నుంచి అంకమ్మగుడి సెంటరు, పాతమల్లాయపాలెం కూడలి మీదుగా బస్టాండు సెంటరు వరకు భారీ పతాకంతో విద్యార్థులు ప్రదర్శన చేశారు. ర్యాలీని జాతీయ జెండా ఊపి ఎంఈఓ సీహెచ్ రమాదేవి ప్రారంభించారు.

ఇంజినీరింగ్ కళాశాలల్లో..

ప్రత్తిపాడు మండలం తుమ్మలపాలెంలోని మిట్టపల్లి ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాలల కార్యదర్శి ఎం.బి.వి.సత్యనారాయణ జెండా ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.గోపికృష్ణ పాల్గొన్నారు. యనమదల కిట్స్ అక్షర్‌లో నిర్వహించిన వేడుకల్లో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకోటయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. 25–ఏ బెటాలియన్ ఎన్‌సీసీ క్యాడెట్స్ కవాతు చేశారు. విద్యార్థినులు చేసిన నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో సుబేదార్ మేజర్ విజయ్‌మహతే పాల్గొన్నారు. వట్టిచెరుకూరు మండలం వింజనంపాడు కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.బాబు, జెండా ఆవిష్కరించారు. ఎన్‌సీసీ విద్యార్థుల కవాతు, విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు, సెక్రటరీ కోయి శేఖర్ పాల్గొన్నారు.



జెండా వందనం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కాకుమాను మండలంలో...

కాకుమాను: మండలంలోని గ్రామాలలో 76వ గణతంత్ర దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాను వెంకటస్వామి ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కె.యుగకీర్తి జాతీయజెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సభ్యురాలు ముజావర్ షేక్ గుల్జార్ బేగం, ఎంఈఓలు కె.ఎఫ్.కెనడీ, కె.విజయ భాస్కర్ పాల్గొన్నారు.

విజ్ఞాన్ యూనివర్సిటీలో..

చేబ్రోలు: చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత అమరవీరుల జ్యోతి వెలిగించారు. విద్యార్థులు నిర్వహించిన ర్యాలీ, ఎన్‌సీసీ పరేడ్, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వివిధ అంశాల్లో విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ చాన్స్‌లర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ ఎంఎస్ రఘునాథన్ మాట్లాడారు.

మురిసిన మువ్వన్నెల జెండా

పొన్నూరు: మువ్వన్నెల జెండా మురిసింది. పొన్నూరులో ఆదివారం గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి.

➡ పొన్నూరు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఎం.రమేష్ బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు అవార్డులు ప్రదానం చేశారు. అనంతరం ఇటికంపాడు రోడ్డులోని మాజీ సైనిక సంక్షేమ సంఘం కార్యాలయంలో కమిషనర్ జాతీయ జెండా ఆవిష్కరించారు.

➡ పొన్నూరు తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పట్టణ సీఐ రవి కిరణ్, డీటీ రాజా రమేష్ పాల్గొన్నారు.

-పట్టణంలోని ఎక్సైజ్ స్టేషన్‌లో సీఐ రమేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. నిడుబ్రోలు జెడ్పీ ఉన్నత పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ యూత్, పీపుల్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం, ఆదేశిక సూత్రాలు అంశంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తొలుత అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

– పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్లో యాతాటి కిషోర్ అధ్యక్షతన గణతంత్ర దినోత్సవం నిర్వహించారు.

వైఎస్సార్ సీపీ కార్యాలయంలో..

గుంటూరు రూరల్: మండలంలోని ఏటుకూరు బైపాస్ రోడ్డులోని ప్రత్తిపాడు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు జెండా ఆవిష్కరించారు.

రెపరెపలాడిన మువ్వెన్నెల జెండా

చేబ్రోలు: విద్యార్థులు భారత దేశ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలని దేశ నాయకుల స్ఫూర్తితో దేశాభివృద్ధికి కృషి చేయాలని చేబ్రోలు తహసీల్దారు కే శ్రీనివాస శర్మ అన్నారు. తహసీల్దారు కార్యాలయం వద్ద కే శ్రీనివాస శర్మ, పోలీసు స్టేషన్ వద్ద ఎస్ఐ డీ వెంకట కృష్ణ జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద జరిగిన రిపబ్లిక్ డే వేడుకలలో ఎంపీపీ కే సాహితి, ఇన్‌చార్జి ఎంపీడీవో ఏ ఉమాదేవి, ఈఓపీఆర్డీ టి ఉషారాణి తదితరులు పాల్గొన్నారు. చేబ్రోలు మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి కే శ్రీనివాసరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

గుంటూరు రూరల్‌లో..

గుంటూరు రూరల్: ఎందరో త్యాగధనుల ప్రాణ త్యాగం నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్య్రం అని మండల పరిషత్ అధ్యక్షురాలు ఇంటూరి పద్మావతిఅంజిరెడ్డి తెలిపారు. ఆదివారం నగరంలోని మండల పరిషత్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. ఎంపీడీఓ బండి శ్రీనివాసరావు, ఈఓపీఆర్డీ శ్రీనివాసరావు, ఏఓ కె.విద్యాసాగర్, ఎంఈఓ ఖుద్దూస్, ఏఈ కె.రమేష్, ఏపీఎం శ్రీరామ్ పాల్గొన్నారు.

ఆర్‌వీఆర్‌జేసీ కళాశాలలో..

చౌడవరంలోని ఆర్‌వీఆర్‌జేసీ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన వేడుకలకు ముఖ్యఅతిథిగా గుంటూరు కార్పొరేషన్ సూపరిండెంట్ ఇంజినీర్ కొడాలి నాగమల్లేశ్వరరావు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ బిఆర్ అంబేడ్కర్, స్వాతంత్య్ర సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్‌సీసీ విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షుడు డాక్టర్ ఆర్.శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ మద్దినేని, కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ ఆర్ గోపాలకృష్ణ, ట్రెజరర్, డాక్టర్ కె కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్, డైరెక్టర్ కె.రవీంద్ర పాల్గొన్నారు.

ఏటుకూరు జెడ్పీ విద్యార్థులకు బహుమతులు

శ్రీమాడిశెట్టి మహాలక్ష్మమ్మ, గార్లపాటి రంగమ్మ ధర్మసత్రం ట్రస్ట్ సౌజన్యంతో ఏటుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా రూ 51వేల రూపాయల బహుమతులు అందజేశారు. ట్రస్ట్ చైర్మన్ గార్లపాటి కిరణ్మయి, ఎండోమెంట్ అధికారి పోతుల రామకోటేశ్వరరావు పాల్గొన్నారు.

విజ్ఞాన్ నిరుల కళాశాలలో

పలకలూరు రోడ్డులోని విజ్ఞాన్ కళాశాల ప్రాంగణంలో జెండా ఆవిష్కరణ చేసి స్వతంత్య్ర సమరయోధుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పీ రాధిక, డాక్టర్ అగర్వాల్ కంటి వైద్యశాల మెడికల్ డైరెక్టర్ అండ్ చీఫ్ సర్జన్ డాక్టర్ కూరపాటి మేఘన, విజ్ఞాన్ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో

ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వీసీ డాక్టర్ ఆర్ శారదజయలక్ష్మీదేవి స్వాతంత్య్ర సమరయోధుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జెండా ఆవిష్కరణ చేశారు. స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ జి.రామచంద్రరావు పాల్గొన్నారు.

చలపతి ఫార్మసీ కళాశాలలో..

దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని చలపతి విద్యాసంస్థల అధినేత వైవి ఆంజనేయులు తెలిపారు. ఆదివారం నగర శివారుల్లోని లాం నందున్న చలపతి ఫార్మసీ కళాశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ నాదెండ్ల రామారావు పాల్గొన్నారు.

గోరంట్ల సెయింట్ ఆన్స్‌లో..

గోరంట్ల గ్రామంలోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో జాతీయ పతకాన్ని ప్రిన్సిపాల్ రెవరెండ్ సిస్టర్ టి.సంధ్య ఆవిష్కరించారు. వట్టిచెరుకూరు మండలం పుల్లడిగుంటలోని రైతునేస్తం ఫౌండేషన్‌లో నిర్వహించిన వేడుకల్లో చైర్మన్ వై.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మహనీయుల త్యాగాలు మరువలేనివి

పెదకాకాని: భారత రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకువచ్చిన రోజును పురస్కరించుకొని రిపబ్లిక్ డే వేడుకలు ఆదివారం నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరించారు. తొలుత జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలల వేసి నివాళులర్పించారు. ఎంపీడీఓ రమావత్ శ్రీనివాసరావు, ఎంపీపీ తుల్లమిల్లి శ్రీనివాసరావు మాట్లాడారు. వివిధ కార్యాలయాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో తహసీల్దార్ కృష్ణకాంత్, ఈఓపీఆర్డీ కె.శ్రీనివాసరావు, శివాలయం ఉప కమిషనర్ గోగినేని లీలాకుమార్, సీఐ పీటీ నారాయణస్వామి పాల్గొన్నారు.



రిపబ్లిక్ డే వేడుకల్లో జెండా వందనం చేస్తున్న ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీపీ



ప్రత్తిపాడులో 220 అడుగుల త్రివర్ణ పతాకంతో కవాతు నిర్వహిస్తున్న శ్రీనివాస హైస్కూల్ విద్యార్థులు



పెదకాకాని శివాలయంలో జెండా వందనం చేస్తున్న డెప్యూటీ కమిషనర్ లీలాకుమార్



చలపతిలో వైవీ ఆంజనేయులు నివాళి



పొన్నూరులో జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ జియా



జెండా వందన సమర్పణ చేస్తున్న వీసీ శారదజయలక్ష్మిదేవి



చేబ్రోలులో మాట్లాడుతున్న ఎంపీపీ సాహితి



విజ్ఞాన్‌లో జెండా వందనం చేస్తున్న అధ్యాపకులు

ఘనంగా నంబూరు వివా పాఠశాల వార్షికోత్సవం

పెదకాకాని: విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించడంతో పాటు దేశభక్తి గల పౌరులుగా ఎదగాలని ఇండియన్ ఆర్మీ మేజర్ వెంకటేష్ శర్మ అన్నారు. మండలంలోని నంబూరు వివా ది స్కూల్ తొమ్మిదో వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఇండియన్ ఆర్మీ మేజర్ వెంకటేష్ శర్మ, వివా వీవీఐటీ విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మేజర్ వెంకటేష్ శర్మ మాట్లాడుతూ అన్ని అంశాలపై విద్యార్థులు అవగాహన సాధించి పరిపూర్ణ వ్యక్తిగా మారి సమాజానికి మంచి చేయాలన్నారు. ఇష్టమైన రంగాన్ని గుర్తించి లక్ష్యంగా ఎంచుకుంటే విజయం తప్పకుండా వరిస్తుందన్నారు. వివా చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలన్నదే వివా ముఖ్య ఉద్దేశమన్నారు. చదువులో గొప్పగా రాణించాలంటే విద్యార్థులు సంతోషంగా ఉండాలని, పాఠశాలలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు పిల్లలకు ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని అందిస్తాయన్నారు. విద్యార్థులకు క్రీడ, సాంస్కృతిక అంశాలలో పోటీలు నిర్వహించి ప్రశంసా పత్రాలను అందించారు. విద్యార్థులు జై జవాన్ జై కిసాన్ అంటూ ప్రదర్శించిన నత్యం, 'భువన విజయం' నాటిక ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో వివా డైరెక్టర్ లెఫ్టినెంట్ కమాండర్ కేఎస్ రావు, ప్రిన్సిపాల్ చదలవాడ సరళ, గుంటూరు క్యాంపస్ హెడ్ మామిళ్లపల్లి వేదవాణి, ఐబీ ప్రోగ్రాం సంధానకర్త కె.మాధవి, సీబీఎస్ఈ సంధానకర్త జ్యోతి మెటిల్డా, సీనియర్ సెకండరీ సంధానకర్త లక్ష్మీభాస్కర్ పాల్గొన్నారు.



వివా స్కూల్‌లో ఇండియన్ ఆర్మీ మేజర్ వెంకటేష్ శర్మను సత్కరిస్తున్న చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్

24/7 వృధారలు

ప్రత్తిపాడు: చెరువుల్లో నీరు తగ్గు ముఖం పడుతుంటాయి. ఈ సమయంలో నీటి వృథాను అరికట్టాల్సిన పంచాయతీ అధికారులే నీటిని వృథా చేస్తున్నారు. చినకోండ్రుపాడు నుంచి నడింపాలెం వెళ్లే రోడ్డులో రేగు తోట ఎదురు ఉన్న నీటి వాల్వ్ లో ఇదిగో ఇలా నీరు నిరంతరాయంగా వృథా అవుతోంది. ప్రతి రోజూ 24/7 నీరు ఇలా వేల లీటర్లు నిరుపయోగంగా పోతున్నా పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు.

